# 34. వసీలా వాస్తవికత

**"విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. ఆయన సామీప్యాన్ని పొందే సాధనం వెతకండి. ఆయన మార్గంలో (యుద్ధ ప్రాతిపదికన) కృషి సలపండి. తద్వారా మీకు సాఫల్యం పొందవచ్చు."**

***(అల్ మాయిద 5 : 35)***

**ప్రియ సోదరులారా..!**

దైవప్రసన్నత చూరగోనే కార్యాలను, సాధనాలను అన్వేషించాల్సిందిగానేను మీ ముందు పఠించిన ఆయతులో అల్లాహ్ సెలవిచ్చాడు. ఏ విధంగా దైవప్రసన్నతను పొందాలో కూడా తెలియజేశాడు. ఆ సాధనమే **'జిహాద్ ఫి సబీలిల్లాహ్'** అంటే అల్లాహ్ మార్గంలో కఠోర శ్రమ చేయటం. దీనిద్వారానే పరలోక సాఫల్యం, విజయం ప్రాప్తమవుతుంది. ఈ ఆయత్‌లో వసీలా అనే పదం ఉపయోగించబడింది. ఈ పదం దగ్గరే చాలా మంది పప్పులో కాలేస్తారు. దీనిని తప్పుగా అర్థం చేసుకుంటారు. వసీలా అంటే ఫాతిహ ఇవ్వటం, నజరానాలు, మొక్కుబడులు, ముడుపులు దర్గాల వద్ద చెల్లించటం, ఉరుసులు, ఖవ్వాలి నిర్వహించటం అని అనుకుంటారు. దీని ద్వారానే పరలోక సిఫారసు ప్రాప్తిస్తుందని, తద్వారా సాఫల్యం మోక్షం అవుతుందని భావిస్తారు. వాస్తవానికి ఇలా భావించటం చాలా పెద్ద పొరపాటు. మరికొందరు ఇమాములు, ముర్షిద్‌లను తమ ధర్మపెద్దలుగా భావించటమే వసీలాగా భావిస్తారు. అలాంటి వారు ఆ తప్పుడు భ్రమలను, భావాలను దూరం చేసి వసీలా వాస్తవికతను గ్రహించటం అత్యంత అవసరం.

వాస్తవానికి 'వసీలా' అంటే కొందరు నిర్ణీత వ్యక్తులు కారు, కొన్ని సత్కార్యాలు సత్క్రియలు. ఒక దుకాణుదారుడు ఎవరైనా ఒక వ్యక్తిని వసీలాగ భావించి తన దుకాణమును తెరిస్తే వసీలా ద్వారా తనకు లాభం వస్తుందని సామాగ్రి అమ్ముడు పోతుందని భావిస్తే అది అతని భ్రమే గాని వాస్తవం ముమ్మాటికి కాలేదు. ఎందుకంటే

teluguislam.net



దుకాణం తెరవకుంటే సామగ్రి అమ్ముడుపోదు. మళ్లీ డబ్బెలా లభిస్తుంది? ఉపాధి ఎలా సమకూరుతుంది?

పరలోకంలో మోక్షం, సాఫల్యం, విజయం, దైవప్రసన్నత కేవలం విశ్వాసం, సత్కర్యాలే వల్లనే ప్రాప్తమవుతాయి. ఖుర్‌ఆన్ గ్రంథంలో విశ్వాసం సత్కార్యాల గురించే పదేపదే తాకీదు చేయటం జరిగింది. ప్రవక్తను, దైవ సందేశహరుణ్ణి, వలీని, పుణ్యపరుషుల్ని 'వసీలా'గా భావించాలని ఖుర్‌ఆన్ గ్రంథంలో ఎలాంటి సంకేతం కూడా లేదు. దైవప్రవక్త (స) అరబ్ దేశంలో ప్రభవించినపుడు ఆయన (స) కాలంలో యూదులు, క్రైస్తవులు, మక్కా ముష్రిక్కులు ఉండేవారు. వారందరూ తమకు తాము హజ్రత్ ఇబ్రాహీమ్, ఇస్మాయిల్, మూసా, ఈసా (అ) వైపుకు సంబంధాన్ని జోడించు కునే వారు.

ఒకవేళ ప్రవక్తల, వలీల వసీలా సరైనదే అయితే దైవప్రవక్త (స) ను వసీలాగా ఆశ్రయించి ఉండేవారు. కాని దైవప్రవక్త (స) పవిత్ర చరిత్రను అధ్యయనం చేస్తే ఎక్కడా ఇలాంటి 'వసీలా' మచ్చుకు కానరాదు. ఆ తరువాత కాలంలో కూడా ప్రజలు ప్రవక్త (స)ను గాని, సహాబాలనుగాని వసీలాగా ఉపయోగించలేదు. దైవప్రవక్త (స) సహాబాల, తాబయీల కాలంలో వసీలా లేనప్పుడు నేడు ఒక ఇమామ్, ముర్షిద్, మౌలానాకు ప్రజలకు వసీలా గురించి నూరిపోసే హక్కు ఎక్కడుంది? ప్రజలను విశ్వాసానికి, సత్కార్యాలకు బహుదూరం చేసి వ్యక్తిత్వ వసీలాలో వారిని ముంచేసి ఆచరణల నుండి వారిని అసమర్థులుగా చేయటం ఎంతవరకు సమంజసం?

యదార్థానికి వసీలా అంటే అల్లాహ్ మార్గంలో అల్లాహ్ ప్రసన్నతను సత్కార్యాల ద్వారా అన్వేషించటం ఇదే ప్రవక్త అనుచరుల, ఇస్లాం విద్యావేత్తల అభిమతం. ఇలాంటి అభిప్రాయాలను సరైన బోధనలను వారు ప్రపంచ నలుములలా వ్యాపింప జేశారు. అలాంటి కార్యాలలోనే అల్లాహ్ వారికి పూర్తి సహాయాన్ని కారుణ్యాన్ని ప్రసాదించాడు. నేటి ముస్లింలు సమాధులు, దర్గాలు, బజార్లలలో ఉరుసులు, సేవలు, చేస్తూ వలీనే తమకు వసీలాగా సరిపోతాడని భావిస్తున్నారు. వలీని గౌరవించటం అంటే సేవలు చేయటం కాదు. వసీలాగా భావించటం ఎంత మాత్రం కాదు. ఇలాంటి అనాచారాలు, అపవచనాలు, మూఢనమ్మకాలు, ముస్లిం సమాజాన్ని ముక్కలు ముక్కలుగా చేస్తున్నాయి.

**మహాశయులారా..!**

వాస్తవానికి 'వసీలా' అంటే పుణ్యకార్యాలు, సత్కార్యాలు. సత్కర్మలు లేకుండా ఇహపరలోకాల్లో విజయం సాధించటం అసంభవం. మీరు ఇంతకుముందు వినే ఉంటారు.... దైవప్రవక్త (స) ఒక సందర్భంలో తమ ప్రియ పుత్రిక అయిన ఫాతిమా (రజి.అన్హా) నుద్దేశించి స్పష్టంగా ఇలా అన్నారు: "నా ప్రియపుత్రిక ప్రపంచంలో నీకు ఇష్టమైన దానిని అడుగు, కాని పరలోకంలో నేను నీకు ఏ విధంగాను ఉప యోగపడలేను. కేవలం మనిషి చేసుకున్న పుణ్యకార్యాలే ఉపయోగపడతాయి." ఇదే విషయాన్ని దైవప్రవక్త (స) ఇతర తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కూడా చెప్పారు. విశ్వాసం, సత్కార్యాలే పరలోక విజయానికి సోపానాలు.

ఒకవేళ 'వసీలా' అనేది ఉంటే ఇబ్రాహీమ్ (అ) తన కన్న తండ్రిని నరకానికి ఆహుతి అవ్వనిచ్చేవారుకాదు. నూహ్(అ) తన కన్నకొడుకును నీటి వరదలో మునగ నిచ్చే వారే కాదు. వారిద్దరు వారిని నరకాగ్ని నుండి కాపాడుకునేవారు.

ఈ సందర్భంగా బనీ ఇస్రాయీల్‌లోని ముగ్గురు వ్యక్తుల గురించి మీకు వినిపించటం జరుగుతుంది. ఆ ముగ్గురు ఒక భయంకర ఆపదలో చిక్కుకుంటారు. అపుడు వారి ఆపదలనుండి ముక్తికి ఏ కార్యాలు వసీలాగా ఉపయోగపడ్డాయో తెలుసుకుందాం.

ఈ సంఘటన ద్వారా గుణపాఠం నేర్చుకునే అవకాశం, సద్బుద్ధిని అల్లాహ్ మనందరికి ప్రసాదించుగాక... ఆమీన్..

అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలిపారు. ముగ్గురు వ్యక్తులు బయటకు బయలుదేరారు. వర్షంలో చిక్కుకున్నారు. వెంటనే ఓ పర్వత గుహలో దూరారు. ఆ గుహ ముఖ ద్వారంలో ఒక పెద్ద బండరాయి వచ్చి పడింది. వెంటనే ఒకరినొకరు పరస్పరం ఇలా అనుకున్నారు. మీరు చేసిన ఉత్తమ సత్కార్యాలతో అల్లాహ్‌ను వేడుకోండి. వారిలోని మొదటి వ్యక్తి ఇలా వేడుకున్నాడు. ఓ అల్లాహ్ నాకు వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారు. నేను మేకలు మేపటానికి వెళ్ళివాణ్ణి. తరువాత ఇంటికివచ్చి పాలు పితికే వాన్ని.

ఆ తరువాత పాల పాత్రను నా తల్లిదండ్రులకు ఇచ్చేవాడిని. వారిద్దరు త్రాగే వారు. మళ్ళీ నేను నా భార్యా పిల్లలకు పాలు త్రాగించేవాడిని, ఒకరోజు నేను ఇంటికి చేరేసరికి నా తల్లిదండ్రులిద్దరు నిద్రలోకి వెళ్ళారు. వారిని నిద్ర నుండి

teluguislam.net



లేపటం నాకు ఇష్టం లేదు. నా పిల్లలు ఆకలి కేకలతో నా కాళ్ళవద్దే ఊగుతున్నారు. ఇదే విధంగా ఈ నా స్థితి నా పిల్లల స్థితి తెల్లవారే వరకు సాగింది. ఓ అల్లాహ్ నీవే సరిగా ఎరుగుదువు. అయితే ఈ రాయిని గుహ నుండి తప్పించు. నేను నీ ప్రసన్నత కోసమే నీ పని చేశాను అయితే అది కొంత తప్పించబడింది. ఒక వ్యక్తి ఇలా అన్నారు. ఓ అల్లాహ్ నీవే సరిగ్గా ఎరుగుదువు. ఒక్క వ్యక్తి ఏదైనా స్త్రీని ఎంతగా ప్రేమిస్తాడో నాకు నా అంటే అంతే ఇష్టం, ప్రేమ నీవునాకు వంద దీనారు ఇచ్చినంతవరకు నేను నీ కోరిక తీర్చను. నేను ఆమెతో సంభోగిం చటానికి ప్రయత్నించాను. అల్లాహ్‌కు భయపడు అంది ఆమె. నేను ఆమెను వదిలివెళ్ళాను. ఓ దేవా! నీవే ఎరుగుదువు. నేను నీ ప్రసన్నత కోసమే ఈ పని చేశాను. ఈ ఆపద నుండి రక్షించు. రాయి ఒక వంతుభాగం తప్పించబడింది. ఇక మూడవ వ్యక్తి ఇలా వేడుకున్నాడు. ఓ దేవా నీవే సరిగ్గా ఎరుగుదువు. ఒక వ్యక్తిని కొన్ని సేర్ల గోధుమలపై పనిమనిషిగా నియమించుకున్నాను. అతను కూలి తీసుకోకుండా వెళ్ళిపోయాడు. నేను ఆ గొధుమలను నాటి వ్యవసాయం చేసి వాటితో గొర్రెలను కొన్నాను. చివరికి ఒక రోజు అతను తన కూలి వేతనం తీసుకువెళ్ళడానికి వచ్చి ఇలా అడిగాడు, ఓ దైవదాసుడా! నా సామాగ్రి నాకు ఇచ్చేయి. ఈ గొర్రెలు నీవే వాటిని తీసుకుని వెళ్ళు అని అతనికి చెప్పాను. అతను ఏమిటి, నాతో పరిహాసం చేస్తున్నావా అని అన్నాడు. దానికి నేను లేదు, నేను ఆ గొధుమలను నాటి వ్యవసాయం చేసి వాటిని కొన్నాను. వీటి యజమానివి నీవే నీ వెంట వీటిని తీసుకెళ్ళ అని బదులిచ్చాను. ఓ అల్లాహ్ నీవే ఎరుగుదువు ఈ పనిని నేను నీప్రసన్నత కోసమే చేస్తే ఈ ఆపద నుండి నన్ను రక్షించు. ఆ రాయి గృహం నుండి పూర్తిగా తొలగిపోతుంది. ఆ ముగ్గురు బయటికి వెళ్ళారు. (సహీహ్ బుఖారీ).